

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# సాహిత్య పరిశోధనలో కర్నూలు జిల్లా కథలు-ప్రాంతీయ దృక్పథం

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar ,
Mahabubnagar District, Telangana, India

***వ్యాస సంగ్రహం:-***

సమాజానికి కావలసిన నీతిని విస్తృతం చేయడానికి, ఒక ఆలోచనతో కూడిన స్వయం సంపూర్ణమైనది, విభిన్న తత్వాలను ఏకోన్ముఖంగా చూపుతూ, ఇతివృత్తాత్మకమైన వచన కళాఖండమే కథానిక. ఆధునిక సాహిత్యంలో కథా సాహిత్య ప్రక్రియ విస్తృతమైన స్థానంలో ఉంది. కథా ప్రక్రియ రచనలు సాహిత్యంలో ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు కొన్ని వేల కథలు తెలుగు సాహిత్య ప్రాచుర్యంలోకి వచ్చాయి. కథా ప్రక్రియలపైన అనేక పరిశోధనలు జరిగాయి, జరుగుతున్నాయి, మరియు కొత్త కథలు పుట్టుకొస్తునే ఉన్నాయి. కథ పుట్టుకకు సామాజిక పరమైన సంఘటన, లేదా సమస్యను ఇతివృత్తంగా తీర్చిదిద్దబడినదియే కథానిక. కథా సాహిత్యంలో కథా వస్తువు సామాజిక అంశాలతో ముడిపడి, సామాజిక ఆలోచనల్ని వ్యక్త పరిచేదిగా రూపుదిద్దుకొన్నది. సామాజిక సమస్యలకు, సంఘటనలకు, ఆలోచనలకు, ఆశయాలకు, లక్ష్యాలకు, సమగ్రమైన పరిష్కార మార్గమే పరిశోధన. సామాజిక మార్పుకు, అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి, ఆర్థిక ప్రగతికి, సాంకేతిక స్థాపనకు నిర్మాణం జరిగితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ఉద్యోగ నియమాకాలకు మార్గం ఏర్పడుతుంది. తెలుగు సాహిత్యంలో కథారచయితలు అనేక రకాలైన సామాజిక వస్తు ఇతివృత్తాలతో కూడిన ప్రక్రియలను రాశారు.కర్నూలు జిల్లా ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం. వ్యవసాయంలోనూ, పారిశ్రామికంగాను ఎలాంటి ఆధారాలు లేని ప్రాంతం, రాజకీయంగా పాలకులు కూడా ఒంటెద్దు పోకడలను అవలంభించి అభివృద్ధికి దూరంగా ఉంచారు. అలాగని వృత్తులవారికైనా జీవనం ఉందా? అని ప్రశ్నిస్తే అది ప్రశ్నగానే మిగిలింది. ఇక మిగిలింది విద్యను అమలు పరచడంలో గత పది సంవత్సరాల క్రింతం నుండి ఎలాంటి మార్పులు లేవు. రైతాంగానికైనా భరోసా ఇస్తారేమో అనుకున్న వ్యవసాయదారులకు గడ్డు కాలమే ఎదురైయింది. సీమప్రాంతం బాగోగుల కోసమైన ప్రాజెక్టుల నిర్మాణం చేపడతారెమో అనుకుంటే, డెబ్బై ఏళ్ళ కాలం నుండి పూర్తి కానీ సిద్ధేశ్వరం ప్రాజెక్టు, నల్లమల ప్రాజెక్టులు సర్వేలతోనే సరిపెట్టుకున్నాయి, ప్రకృతి కరుణిస్తుందను కుంటే అది కూడా ఒరగంటి చూపు చూస్తుంది. ఇలా ప్రతి అంశంలో కర్నూలు జిల్లా ప్రాంతము వివక్షతను ఎదుర్కొంటూనే ఉంది. ఇన్ని వివక్షల వలన ఉపాధి అవకాశాలు కరువైనాయి, ఉద్యోగ ఉనికే లేకుండా పోయింది.వివక్షలన్నింటికి విముక్తి లభిస్తే కానీ ప్రాంతీయ అభివృద్ధికి మార్గదర్శకం రాదు. ప్రాంతీయ అభివృద్ధి దిశగా,సామాజిక చైతన్య వంతం వైపుకు ఆలోచన చేసే కథలు కర్నూలు జిల్లా కథారచయిత కలము నుండి వెలువడ్డాయి. వాటిలో ఉన్న సమస్యా పరిశీలన మార్గాలను విశ్లేషించి అవగాహనతో ముందస్తు కార్యచరణకు మార్గనిర్దేశకత్వాన్ని తెలియజేయుటకు“**సాహిత్య పరిశోధనలో-కర్నూలు జిల్లా కథలు-ప్రాంతీయ దృక్పథం**” అనే అంశంతో వెనుక బడిన ప్రాంతంలో ఉన్న సమస్యలు, వివక్షలు, భౌగోళిక పరిస్థితులు, జీవన స్థితిగతులు, రాజకీయ ప్రభావాలు, ఆర్థిక వ్యత్యాసాలు, విద్యావిధానం, వ్యవసాయరంగ మొదలగు విషయాలపైన విశ్లేషాణాత్మక వైఖరిని తెలియజేయడమే వ్యాసాంశము యొక్క ఉద్దేశం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

***కీలక పదాలు:-*** తెలుగు సాహిత్యం, కథాప్రక్రియలు, కర్నూలు కథలు, ప్రాంతీయత, సామాజిక అంశాలు, ప్రాంతీయ వివక్ష, రాజకీయాంశాలు, సామాజిక జీవనం.

***లక్ష్యాలు:-***

* కర్నూలు జిల్లా కథలపై పరిశోధనతో ప్రాంతీయ సమస్యల పరిష్కారం జరుగుతుంది
* ప్రాంతీయ కథలపై పరిశోధన వలన భాషా, సాంస్కృతికాంశాలు వైవిధ్యం తెలుస్తుంది.
* ప్రాంతీయ కథలపై పరిశోధన వలన ప్రాంతీయ అభివృద్ధి, పరిస్థితులు అవగతమతాయి.
* కర్నూలు జిల్లా కథలపై పరిశోధన వలన కర్నూలు కధాసాహిత్యం చరిత్ర తెలుస్తుంది.
* ప్రాంతీయ కథలపై పరిశోధన వలన ప్రాంతీయఅస్తిత్వం, వివక్షతల పరిష్కారములను రూపొందించుకోవచ్చును.
* ప్రాంతీయ కథలలో సమస్యలకు భవిష్యలో పరిష్కారములను రూపొందించుకోవచ్చును.

***ఉపోద్ఘాతం:-***

ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో కథావిస్తృతికి విస్తారమైన కృషి జరుగుతున్నది.వివిద రకాలైన కథావస్తువులు వైవిధ్యబరితంగా కనబడుతున్నాయి.ఇంతకు ముందు కథల్లో కనపడని మనిషి బ్రతుకు పార్శ్వాలు ఈనాటి ఇతివృత్తాల్లో చోటు చేసుకుంటున్నాయి. దీనికి గల వివిధ కారణాల్లో ఒకటి ఈనాటి కథకులు భిన్న వర్గాల నుండి, భిన్న వృత్తి, ప్రవృత్తి మార్గాల నుండి వచ్చిన వారు కావటం, వీరంతా మానవ సంబంధాల్లోనూ, సామాజిక జీవనంలోనూ వచ్చిన, వస్తున్న పరిణామాల్ని స్వానుభవంతో రచనలు చేయడం వలన కథల్లో వాస్తవిక ప్రజాజీవితాలు దర్శనమిస్తాయి. సంక్షోభిత సమాజంలో మనిషి జీవనం మీద వివిధ వ్యవస్థల ప్రభావాల్ని లోతైన అవగాహనతో, అధ్యయనంతో, పరిశీలనతో ఆవిష్కరిస్తున్నారు.అందువలన ఈ నేపథ్యంలో వచ్చిన కథానికల్లో ప్రాంతీయత అంశం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.కథానికలో వస్తువు స్థలానికి సంబంధించిన విలక్షణత మీద ఆధారపడి ఆ స్థల నేపథ్య చిత్రణ అనివార్యమైనప్పుడు ప్రాంతీయత ప్రముఖ పాత్ర వహిస్తుంది.రాయలసీమ కర్నూలు జిల్లాలో ఒకచోట ఫాక్షన్ రాజకీయాల చిత్రణే ఇతివృత్తమైన కథలో ప్రాంతీయ ఆవశ్యకత వుంటుంది. అలాగే, అక్కడి కరువు,అనావృష్టి, నీటి ఎద్దడి వంటి సమస్యల చిత్రణే కథానికకి ఆధారబిందువు అయితే అప్పుడు ఎగురు తిన్నతంగా ఉంటే కరువు,అనావృష్టి,నీటి ఎద్దడి వంటి సమస్యల చిత్రణే కథానికకి ఆధారబిందువు అయితే అప్పుడు ప్రాంతీయత అవసరం అవుతుంది.ప్రాంతీయ సమస్యలపై పరిశోధనలు జరపడం వలన ఆ ప్రాంతాలలో ఉండే సమస్యలకు పరిష్కారాలు రూపొందించి తగిన జీవనోపాధి అవకాశాలను అందించవచ్చు అనేది పరిశోధన ఫలితం అవుతుంది.

***ప్రాంతీయత:-***

ప్రాంతీయత అనేది తెలుగు కథకి ఇవాళ కొత్త అంశం కావు. తెలుగు కథ పుట్టినప్పటి నుంచి 'ప్రాంతం' అనేది ఆ కథకి పునాది. ప్రాంతీయ నేపథ్యం లేకుండా తెలుగు కథ ఏనాడూ లేదు. కాని, ప్రాంతాన్ని ఒక దృక్పథాంశంగా తీసుకోవడం గత రెండు దశాబ్దాలుగా కర్నూలు జిల్లా కథా నిర్మాణంలో, కథా సాహిత్య విమర్శలో కనిపిస్తున్న మార్పులు.ఈ మార్పుని మరింత స్పష్టంగా నిర్వచించడానికీ, లేదా వివరించడానికీ 'ప్రాంతం' లేదా 'ప్రాంతీయ వాదం' అనే రెండు భావనల్ని చర్చించి, ఈ 'ప్రాంతీయత' అనే చర్చలో కర్నూలు జిల్లా కథ స్థానాన్ని అంచనా వెయ్యడం ఈ వ్యాసం ముఖ్య వుద్దేశం. అయితే ప్రాంతీయత అనే భావనకి ఇంతకు ముందే తెలుగు సాహిత్య, సామాజిక రంగాలలో ఒక అంతర్భావం నిర్మితమయి వుంది కాబట్టి ఆ పదానికి బదులు 'స్థానికత' అని


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కొంత విస్తృతార్ధంలో వుపయోగించాల్సిన అవసరం వుంది.ఇవాళ ప్రాంతం పేరుతో తెలుగు కథకులు చర్చలోకి తీసుకు వస్తున్న అంశాలు అవి ఆయా ప్రాంతాలకు సంబంధించిన సమస్యలు మాత్రమే కాదు, కొత్తగా ప్రపంచీకరణ పేరిట వస్తున్న ఆర్థికాంశాలు, మార్కెట్, అంతర్జాతీయ రాజకీయ ప్రేరిత భావనల్ని యెదుర్కోవాలన్న ప్రతిఘటన,కోరిక స్థానిక కథకులలో కనిపిస్తోంది.తెలుగు కథ ఇప్పటి దాకా సాగించిన నూరెళ్ళ ప్రయాణానికి, ఇప్పుడు రెండో వందలో సాగించబోతున్న కొత్త ప్రయాణానికి కొత్త పునాది మరీ ముఖ్యంగా ఈ పదేళ్ళ కథల్లో వుంది.ప్రాంతీయ అసమానత అనే అంశమే ఈ కొత్త శతాబ్ది ప్రయాణానికి కేంద్ర బిందువు అయినప్పటికీ,కర్నూలు జిల్లా కథలు ఆ పరిమితిని దాటి 'స్థానికతను' బలంగా తీర్చిదిద్ది,అభివృద్ధిని,ఉపాదిని,ఉద్యోగాలను, రాజకీయాలను,భవిష్యత్ ను సవాల్ సవాలు చేయబోతున్నదనే వాదం ఈ వ్యాసంలో ప్రధానమయినది.

## *ప్రాంతీయ వివక్షత:-*

రాయలసీమ జిల్లాలో ముఖద్వారం కర్నూలు జిల్లా. ఆంధ్రరాష్ట్ర విభజన తరువాత ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దు కున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ నీటి పంపకంలో రాయలసీమ జిల్లాలన్నింటికీ తుంగభద్ర,కృష్ణానదీ జలాలే శరణం అయినాయి. ఈ నది జలాలపై శ్రీశైలం రిజర్వాయర్ నిర్మించినప్పటికీ అది రాయలసీమ ప్రజానికానికి అందని ద్రాక్షగానే మిగిలింది. రాయలసీమ జిల్లాలకు మరొక మార్గంలో నీటిని అందించాలంటే ఒకే ఒక మార్గం సిద్దేశ్వరం గూడెం వద్ద సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం. రాయలసీమ ప్రాంతంలో కర్నూలు జిల్లా ప్రజలకు కాలువలకు నీళ్లు వస్తాయని,నీళ్ళు వస్తే, ఎండిన కాలువలు ఉండవు, కాలువ గట్టు మీద ఎండిన చెట్టుకు వేలాడే రైతు శవాలుండవు, గుండెలు బాదుకుని ఏడ్చే రైతుల భార్యలు ఉండరనే వాదన. ప్రాంతీయ ఉద్యమ రూపంలో సమస్య పరిష్కరించుకోవాలని డెబ్బై ఏండ్ల నుండి అధికారులు,రాజకీయ నాయకులు, మనము, మనము తెలుగు వాళ్ళమని నమ్మబలికించి మోసపూరిత వైఖరితో కర్నూలు జిల్లా ప్రాంత నీటిని తరలించుకుని వెళ్ళుతున్న కోస్తాంధ్రులు చూపుతున్న ప్రాంతీయ వివక్షతకు అద్దం పట్టేలా చరిత్రను చూచాయగా ప్రస్తావించాడు రచయిత.డెబ్బై ఏండ్ల నుండి నీటి కోసం ఉద్యమాలు చేస్తూ, నల్లమల విప్లవోద్యమంలో వందల మందిని హత్య చేసిన క్రమం, ఉద్యమాన్ని అణిచివేసిన తీరు, కపిలేశ్వర ఉద్యమాన్ని నెత్తురు చారికలు చేసిన తీరు, చెంచుల జీవితాలలో ఎన్నెనెన్నో విషాదాలతో నేటికీ సమస్య సమస్యగానే ఉంది. కానీ ఏ పాలకులుగానీ, రాజకీయ నాయకులు గానీ,అధికారులు గానీ సమస్యా పరిష్కారమును చూపకుండా కాలయాపనం చేసి కర్నూలు జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధిలో, వ్యవసాయంలో, ఉపాధి అవకాశాలు కల్పనలో అదఃపాతాళానికి తొక్కేశారు. కర్నూలు జిల్లా కథారచయితలు రాసిన సిద్దేశ్వరం అడుగు కథల పరిశోధనలో వాస్తవికత బయటకు వచ్చింది. ఇన్ మోషన్ కథలో సుంకులు పాత్ర ద్వారా శ్రీశైలం డ్యాం నిర్మాణం కోసం గూడెం ప్రజలు, కొంపా,గోడు పోగొట్టుకొని ఆవేదన చెప్పిన మాటలతో **"అసలు అనా కొడుకులు ఈడ కాదంట డ్యాం కట్టాల్సింది. పై దిక్కు కట్టాల్సిందేనంట (సిద్దేశ్వరం) ఇన్ని ఊర్లు ముంచి, ఇంత మంది కడపులు కొట్టి దీన్ని కడుతుండేది. చేలకు నీల్లయ్యేడానికి కాదంట, కరెంటు చేస్తరంట కారెంటు. లచ్చల మందిని నాశనం చేసిరి దొంగ నా కొడుకులు"**-1 అని ఆవేదనలో తెలయజేసిన వైనాన్ని రచయిత ప్రాంతీయ వివక్షతను బయటపెట్టాడు.ఇన్ మోషన్ కథలో రచయిత పాణి తన రచన ద్వారా కొండ జాతులు వారు తమ జీవితాలను త్యాగం చేసి, కర్నూలు ప్రాంతాన్నికి పారుదల నీటి ప్రాజెక్టుకు కారకులైనారని,వారి జీవితాలు నాశనమైనా రాజకీయ నాయకుల పంతాలు,సంపన్నుల సంతోషాలకే పట్టం కట్టి సిద్దేశ్వరం ప్రాజెర్ప నిర్మాణంలో వివక్షతను ఏ పరిదిలో అవలంభించారనే నిజాన్ని,మనస్సుకు హత్తుకునేలా తీర్చిద్దిజాడు రచయిత.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

### *ప్రాంతీయ అస్తిత్వం:-*

ఆధునిక నాగరికత ఆరంభమవ్వడంతో ఆధునిక సాహిత్యంకు పునాది ఏర్పడింది. సాహిత్యంలోకి కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావంతో విభిన్నమైన సాహిత్య ప్రక్రియలు ప్రవేశించాయి. నాగరికత ప్రపంచంలోకి టెలివిజన్,గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ), కంప్యూటర్,సాంకేతికత ప్రవేశించి ప్రాంతీయతను మింగేశాయి, ప్రాంతీయంగా జన జీవితాలలో మమేకమైన గ్రామీణ సాంస్కృతి, సామరస్యమూ, సమైక్యత ప్రజల్లో ఎంత బలంగా ఉందనేది? తెలుస్తుంది. వర్తమాన ఆధునిక నాగరికత సమాజంలో పెరిగిపోతున్న అసహనతో రాజకీయాలు,స్వార్ధపర రాజకీయాలు, కుటుంబ రాజకీయాలు, మత రాజకీయాలు, కుల రాజకీయాలు ఒక ప్రాంతాన్ని ప్రగతిశీల దృక్పథానికి ఎంత దూరంలో ఉంచాయనే విషయాన్ని రచయితలు స్పష్టంగానే పరిశీలిస్తూ తమ రచనా అస్త్రాలను ప్రయోగించారు. కర్నూలు జిల్లా కథల్లోని ప్రాంతీయ అస్తిత్వ స్పృహతో పాటు, ప్రాంతీయ అస్తిత్వ చైతన్యం కూడా ఉందని నిరూపించిన కథగా 'కెంపు' జీవం పోసుకుంది. కర్నూలు జిల్లాలో కొన్ని ప్రత్యేకమై గ్రామాల్లో బోయ కులస్థులూ, కురువ కులస్థులూ మెజారిటీగా ఉన్నా అధికారము మొత్తం కూడా రెండు, మూడు కుటుంబాలున్న గౌడులే చలాయిచేవారు. తమ రాజకీయ పెత్తనం కోసం గౌడులు బోయ కులస్థులను పావులుగా వాడుకున్నారు. రాజకీయ పలుకుబడి కోసం రెండు మెజారిటీ వర్గాల వారిని వాడుకొని వారి కుటుంబాలకు పూట గడవని స్థితిలోకి తీసుకొచ్చారు. కాలం ముందుకు సాగుతున్న కొద్దీ గౌడల రాజకీయం, ఫ్యాక్షన్ తెలిసేకొద్దీ, కురువలు, బోయలు ఒకటిగా కలసి **"మాము బాగు బడటం ఇష్టము ల్యాక సేన్లకి ఈయపోప్లె నీళ్ళు రాకుండా సేసినారు. కిన్లోల్లు నీల్లు దొంగులుక పోయ్యేదని మనం ఎందుకనుకునాలి? ఈనాయండ్లకి సేన్లు పండితే మన మాట ఇనరు అనేది ఆయపోప్లు అనుమానం దానికే ఇన్ని దినాలయినా సుక్కనీల్లు త్యాల్యా"**[2] అని రామాంజనేయులు పాత్రతో ప్రాంతీయ అస్తిత్వ భావాన్ని రచయిత వ్యక్తపరిచిన తీరు ప్రాంతీయ పల్లెప్రజలను ఆలోచింపజేసిలా చేశాయి.ఫ్యాక్షనిజానికి,పెత్తందారుల రాజకీయాలకు బలైన జీవితాలకు చికిత్స చేస్తూ రచయిత కథను ముగించిన పద్ధతి ఆకట్టుకుంది.కెంపు కథా వస్తువును సూక్ష్మ పరిశోధనా తీరుతో విశ్లేషించినప్పుడు, ప్రాంతీయ రాజకీయాలు అనేవి ప్రాంతీయ అభివృద్ధికి మాయని మచ్చల్లాగా మిగిలి పోయి,గ్రామీణ ప్రజా జీవితాలకు విద్య,ఉపాధి, ఉద్యోగం, వృత్తులు, వ్యవసాయం, చైతన్యం అనే అంశాలకు ఆమడ దూరంలో ఉంచాయని స్పష్టంగా అవగతమవుతుంది.

### *ప్రాంతీయ వైఖరి:-*

కర్నూలు జిల్లా సొంతం అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం, వ్యవసాయంలోనూ పారిశ్రామికంగాను ఎలాంటి ఆధారాలు లేని ప్రాంతం, రాజకీయంగా పాలకులు కూడా ఒంటెద్దు పోకడలను అవలంభించి అభివృద్ధికి దూరంగా ఉంచారు. అలాగని వృత్తు లవారికైనా జీవనం ఉందా? అని ప్రశ్నిస్తే అది ప్రశ్నగానే మిగిలింది. ఇక మిగిలిన వాటిని అమలు పరిచడంలో గత పది సంవత్సరాల క్రింతం నుండి ఎలాంటి మార్పులు లేవు. రైతాంగానికైనా భరోసా ఇస్తారమో అనుకున్న వ్యవసాయ దారులకు గడ్డు కాలమే ఎదురైయింది. సీమప్రాంతంలో ముఖ్యమైన ప్రాజెక్టులు నిర్మాణం చేపడతారెమో అనుకుంటే,డెబ్బై ఏళ్ళ కాలం నుండి పూర్తి కానీ సిద్ధేశ్వరం ప్రాజెక్టు,నల్లమల ప్రాజెక్టులు సర్వేలతోనే సరిపెట్టుకున్నాయి, ప్రకృతి కరుణిస్తుందను కుంటే అది కూడా ఒరగంటి చూపు చూస్తుంది.ఇలా ప్రతి అంశంలో కర్నూలు జిల్లా ప్రాంతము వివక్షతను ఎదుర్కొంటూనే ఉంది.ఇన్ని వివక్షతల వలన ఉపాదులు కరువైనాయి,ఉద్యోగ ఉనికే లేకుండా పోయింది.ప్రతికూలంగా వివక్షలన్నింటికి విముక్తి లభిస్తే కానీ ప్రాంతీయ అభివృద్ధి మార్గదర్శకం రాదు. ప్రాంతీయ అభివృద్ధి దిశగా, సామాజిక చైతన్యం వైపుకు పునాది వేసే కథలు కర్నూలు జిల్లా కథారచయిత కలము నుండి వెలువడ్డాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కర్నూలు జిల్లా కథల్లోని ప్రతి వస్తువు విచిత్రమైన రీతిలోనే దర్శనమిస్తుంది,ఎందుకంటే ఈ ప్రాంతంలో ఉన్న పరిస్థితులే కారణం.స్వాతంత్ర్యం తరువాత భారతదేశా నీకైతే స్వాతంత్ర్యం వచ్చిందేమో కానీ కొన్ని వేల గ్రామాలకు మాత్రం స్వాతంత్ర్యం లేక భూస్వాములు, వడ్డీదారులు పాదాల కింద నలిగి పోతున్నారు. ఇలాంటి వాస్తవిక జీవితానికి అద్దం పట్టేలా కర్నూలు జిల్లా ప్రాంతీయ గ్రామాల్లో ఎంతో మంది పేదవారి బతుకులు స్మశాసనం సేదదీరుతున్నాయని చెప్పడానికి 'పుండు' కథలో రచయిత వెల్లండి శ్రీదర్ నల్లదొరత నాన్ని ఎండగట్టాడు దేశాన్ని తెల్లవారలు బానిసలుగా చేసుకుంటే ప్రాంతాలను నల్లదోరలు బానిసలుగా చేసుకున్నారు. బ్రతుకు జీవనంలోభర్త మరణించిన భార్య పరిస్థితి ఎట్లా ఉంటుందనే నీలవేణి జీవితంలోకి తొంగి చూస్తే కళ్ళు చెమ్మగిల్లుతాయి. కాల్ మని బిరుదు పొందిన రాజశేఖర్ వంటి వడ్డీ వ్యాపారితో అప్పుతీసుకున్న పాపానికి మిత్తల మీద మిత్తి పెరుగుతుంది. నీలవేణి తన ముగ్గురు ఆడపిల్లల జీవితాల కోసం తప్పని పరిస్థితుల్లో అప్పుచేయాల్సి వచ్చిందని అదీ కూడా వడ్డీలకు అప్పిచ్చేవారి దగ్గర అంటే ఎలా ఉంటుంది? ఆపద వస్తే పదిరూపాయలు, పిండం అడ్డం తిరిగితే ఇరవై రూపాలు అయినా తప్పలేదు. పెద్ద కూతురు పురుడు కోసమని యాభైవేలు ఆ డబ్బును తిరిగి కట్టేసరికి ప్రాణం మీదికి వచ్చింది అంటూ నల్లదొరల చలామణి తెలిసేలా చెప్పింది. **"ఈ పిల్లాడ్ని యాభైవేల పోసి కొన్నర భుజానికెత్తుకుంటే యాభై వేల రూపాయలు నోట్ల కట్టను ఎత్తుకున్నట్టే ఉన్నది"**-3 అని నీలవేణి పాత్రతో పలికించిన తీరుతో సామాజిక జనజీవనంపై ధనవంతులు, పెట్టుబడిదారు, వడ్డీలదారులు ప్రజల పట్ల ఎంత అమానుషంగా నుడుచుకుంటున్నారనేది రచయిత వాస్తవిక పరిస్థితులు పేదప్రజల జీవితానికి దగ్గరగా చూసి అనుభూతిని కనిపించేలాచిత్రించాడు.

### *ప్రాంతీయ స్పృహ:-*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మండలికాలుగా విభజించినప్పుడు మధ్యమండల జిల్లాలు ఎప్పుడు కూడా అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు ఉంటాయి. ఇక కళింగాంధ్రా కూడా ఒక రకంగా అగ్ర వర్ణాల వారి నుండి చిన్న చూపి, ఇక పశ్చిన మండలంగా ఉండే రాయలసీమ జిల్లాలలో మంత్రులు,శాసన సభ్యులు,కౌన్సలర్స్ నుండి చివరన గ్రామ సర్పంచులు కూడా అగ్రవర్ణాల వారే నేటికి నడుపుతున్నారు. రాయలసీవు జిల్లాలో మెజారిటీ ప్రజాకం బి.సి.లు, ఎస్.సి. వర్గాల వారే, అయినప్పటికీ కేవలం ఐదారు కుటుంబాలు మాత్రమే రాజకీయాన్ని శాసిస్తున్నాయనే వాస్తవాన్ని "చెదరంగం" కథ ద్వారా నాగమ్మ పూలే తెలియ జేసింది. కర్నూలు జిల్లా అంతటా అత్యధికంగా మెజారిటీ ప్రజలు బి.సి.లు, తరువాత ఎస్.సి.లు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా రాజ్యాంగం నిర్మించి హక్కులు కల్పించినా అవి నెరవేర కుండా అడ్డుపడే పరిస్థితులను కల్పించారు అగ్రవర్ణాల రాజకీయ చతురంగులు, రాజకీయంగా - బి.సిలు గానీ, ఎస్.లు గానీ ఎదగడం జీర్ణించుకోలేరు,అందులో మరీ ముఖ్యమైనది అగ్రకులాల వారు "ఐదారు కుటుంబాలే ఉన్నా? వారే రెండు గ్రూపులుగా విడిపోయి చెరో పార్టీలో తిష్టవేసి దళితులకు మొండి చేయి చూపిస్తున్నారు అనే వాస్తవికతను తెలియజేయుటకు **"యిడ్డూరం గాకపోతే, ఎన్నడూ లేంది, యియ్యాల ఓ.సి. రిజర్వుల దానికి, యస్సీవోడు నిలబడ్డాడా? ఎంత దిమాకు కాకపోతే రెడ్లమీందకే పోటికొస్తాడా? ఈ చుట్టు పక్కల ఎప్పుడైనా ఓ.సిల దానికి, బి.సి. వాడు గానీ, యస్సీవోడు గాని నిలబన్నారా? వీడెవర్ని సూస్కుని నీల్లుతుండాడు. ఈ రోజు గడ్సిపోని, రేపొద్దున్నా గదవాని పని పట్టేది, మన నాయకులు"**-4 అని రెడ్డి మనుసులు మాట్లాడిన వాస్తవికతను బట్టి దళితుల పట్ల చూపుతు వైఖరికి, రాజకీయ చదరంగంలో దళితులకు మొండి చేయిగా మిగులుతుందని రచయిత్రి ఆగ్ర వర్ణాల వారి ఆధిపత్య ధోరణిని తేటతెల్లం చేసింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కర్నూలు జిల్లాలో ప్రవహించేది ఒక తుంగభద్ర నది. ఇది జీవనది కాదు వర్షాధార నది, దీనికి తోడు ఉపనది కందూనది. వర్షప్రభావం ఎంత తీవ్రమైనదిగా ఉన్నప్పటికి తుంగభద్రకు వరద వస్తే కర్నూలు నీట మునిగే అవకాశమే లేదు.అంతే కాకుండా ఎవరూ కూడా ఊహించలేనటువంటిది. తుంగభద్రలో తాగడానికి, వ్యవసాయానికే నీరు లేవంటే, వరద వస్తుందంటే ఏలా నమ్మాలి అనే మాట వాస్తవమైనది, ఎంత పెద్ద వర్షం వచ్చినా కర్నూలు వాస్తవీయులు వరద గురించి ఆలోచించరు. అలాంటిది 2009 సంవత్సరము కనివిని ఎరుగని రీతిలో తుంగభద్రకు వరద వచ్చి కర్నూలు ముంపు గురై అందరిని ఆశ్చర్యపరిచింది, రచయిత హరికిషన్ ఈ వాస్తవికతను తెలియజేయడానికి ‘వరద’ అనే కథలో వస్తువుగా చిత్రంచి ప్రాంతీయ సమస్యను సమాజకి తెలియజేశాడు.“**ఏం కాదులేరా...ఎన్ని చూళ్ళా ఇట్లాంటివి. మాతాత చెప్పినాడు ఒకసారి.. దాదాపు వందేళ్ళ కిందట ఊరిబైట సుంకులమ్మ గుడి మునిగి గోపురం కనబడిందట. ఊరంతా మిట్ట మీదకి అదే ఇప్పుడు కొత్తగా బిల్డింగులు కట్టి నారు చూడు అక్కడికి చేరి ప్రాణాలు కాపాడుకున్నారట. మేం ఆయన నోట వినడమే తప్ప పుట్టి ఇంత వరకూ అట్లాంటి వరదను ఎప్పుడూ చూపేదు. ఎంతోచ్చినా సుంకులమ్మ గుడి మెట్ల కాడికే**”-5 అని ఒక ముసలా యన పాత్రలో చెప్పించడం వలన ఎప్పుడూ లేని వరద కనీవినీ ఎరుగని రీతిలో వచ్చి ముంచెత్తిందంటే ప్రభుత్వ అధికారుల నిర్ణయ లోపాలు, రాజకీయ ప్రాబల్యము, కొన్ని ప్రాంతాల వారు ఎక్కువ నీరు నిల్వచేసుకోవాలనే దురాలోచన కూడా ఉందనే నిజాన్ని బయట పెట్టి ప్రయత్నం రచయిత ఆలోచనలో కనిపిస్తుంది.

*ప్రాంతీయ సంప్రాదాయం:-*

కర్నూలు జిల్లా ప్రాంతీయంగా చాలా వ్యత్యాసాలు కల్గిన ప్రాంతం,వివిధ రకాలైన సామాజిక జీవితాలకు అద్ధం పడుతుంది.ప్రాంతీయంగా ఉండే కొన్ని సంస్కృతి,సాంప్రదాయాలు సామాజిక జీవితాల్లో భవిష్యత్ ఆశలు చిగురింపజేసేలా ఉంటాయి. ఇటిక్యాలపాడు గ్రామం కర్నూలు జిల్లాని ఒక విచిత్రమైన గ్రామం. గ్రామస్తులందరూ సానవంతులు, ధైర్యవంతులు, ఎందుకంటే నీళ్లు లేని చోట ఆ ఊరిని కట్టారు.త్రాగడానికి నీళ్ళు ఉండవు, వేరే గ్రామం నుండి తెచ్చుకోవాలి.ఈ నుండి పరిస్థితులను చూసి పురుషులు ఎంత మొనగాళ్లయినా పెళ్లికి పిల్లని ఇచ్చేవారు కాదు. ఇటిక్యాలపాడు చుట్టు పక్కలోని ఒక పల్లె అయిన సుందర శిల్పం ఊరుదేవర చేస్తున్నారని తమ ఊళ్లో రెండు, మూడు సంవత్సరాల నుండి కనిపించే దున్నపోతు కనిపించక పోవడం పెద్ద దేవర సంగతి తెలిసింది. ఊరంతా కూడా ఒకరితో ఒకరు కలిసినప్పుడు ఇదే పంచాయితి. రామిరెడ్డి, సంజీవరెడ్డి కమ్మరి భగవంతు కొలిమి దగ్గర కూడా ఇదే పంచాయితీ వినిపించింది. కమ్మరి భగవంతు అయితే నిప్పుకణికల్లా ఉండే యువకుల్ని తన కొలిమిలో ఉండే నిప్పును రగించినట్లుగా రగిలించాడు “**మొనగాళ్ళయితే త్యాండి మర్రి పొలముద్దు మన పూరి నీటి కరువైనా తీరిపోతాది. మీకళ్ళా పెండ్లిండయి పోతాయ్ అంటూ నవ్వుత ఎగతాళి చేస్తూ,ఎకసెక్కంగా సంజీవరెడ్డి రామిరెడ్డిలు వైపు చూస్తు అన్నాడు**”-6 దేవర సంబరాలు అంబరాన్ని అంటాయి.

గ్రామపెద్దలు,అధికార్లు,గ్రామస్తులు పొలిముద్దు ఎగరవేయడాని తలారి చేత గుండ్రంగా గీతగీయించారు.మేళాలు, తాళాలు తప్పెట్లూ,తాసెలు,కాల కొమ్మలు,బూరలూ చెవులు చిల్లులు పడేలా మారుమోగు తూన్నాయి. నిండు ముత్తైదువు అపురూపంగా పట్టెల ‘పొలముద్దు’ను తలమీద మోసుకొని నిలబడి ఉంది.తలారి గుండ్రంగా గీసిన గీత మధ్యలో నిలబడి ఒకసారిగా పెను కేశ వేశాడు.అప్పటి వరకు కర్ణకఠోరంగా ఉన్న వాయిద్యాలన్ని ఒకసారిగా ఆగి పోయి చీమ చిటుక్కుమంటే వినబడేంత శబ్దం ఆవరించింది అక్కడ.తలారి పొలిముద్దును ఆకాశానికి ఎగరవేస్తున్నాను,“**ధైర్యవంతుడు,మొనగాడు ఎవరైనా ఉంటే తన పేరు,ఊరు పేరు**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**చెప్పి,ఎవరికి దొరకుండా తీసుకెళ్ళవచ్చు, మా ఊరి పొలిమేర్ల దాటిలోనే వాడి తలనరికి వేస్తాం,లేక పోతే అది వారి స్వంతం"**[7] అన్నాడు. డప్పులు, తప్పెట్లు మారుమోగాయి, పొలముద్దును పైకెగరేశాడు అంతలోనే జనం మధ్యలో పొలికేక వినిపించింది.నాపేరు సంజీవరెడ్డి,మాది ఇటిక్యాలపాడు గ్రామం అని అంటూ పొలిముద్దుతో జనంలోకి కలసిపోయాడు. ఊరికి నీళ్లు లేవు,నీటికరువు పొలిముద్దుతో తీరుతుందనే దృఢసంకల్పంతో ప్రాణాల్ని లెక్క చెయ్యకుండగా పొలిముద్దును ఊరి వాకిల్లోకి విసిరాడు,తన తలను కత్తికి అర్పించాడు.ఆత్మబలిదానానికి అన్నట్లు బావిలో నీటి ఊట ఉబికింది.పోలిముద్దు కథ నుండి మనిషికి తను పుట్టిన మట్టి కోసం, తన ప్రజల కోసం, జీవితాన్ని త్యాగం చేసిన సౌర్యవంతులు చాలా మంది ఈ ప్రాంతంలో ప్రజల గుండెల్లో ఉత్సాహం,త్యాగం సహాసం,ధైర్యం నింపేవారిగా ఉన్నారని రచయిత సమాజానికి తెలయజేశాడు.

***ముగింపు:--***

ప్రాంతీయంగా ఉండే సమస్యలను గుర్తించినప్పుడు, ఆ సమస్యల పరిష్కారమునకు మార్గం ఏర్పడుతుంది.సాహిత్య పరిశోధనలో కథాప్రక్రియ సమాజంలో నెలకొన్న సమస్యను ఇతివృత్తాలుగా ఎన్నుకొని పాఠకులకులకు తెలియజేయడంలో రచయితల అనుభవం అపారమైనదిగా చెప్పవచ్చు. కర్నూలు జిల్లా కథారచయితలు వారి అనుభవాన్ని, వారిలో ఉండే ప్రాంతీయ మమకారాన్ని అన్వయించి ప్రాంతీయ దృక్పథంతో రచనలు చేశారు. కథా ప్రక్రియల్లో కథావస్తువు పాఠకుడి నిజజీవితానికి దగ్గరగా ఉండటం వలన సామాజిక సమస్యను వ్యక్తపరచినట్లువుతుంది.ఈ సమస్యకు పరిపాలకుల నుండి ప్రభుత్వము నుండి ప్రాంతీయంగా ఉండే సమస్యకు పరిష్కార మార్గం చూపుటకు అవకాశం ఉండటం వలన ప్రాంతీయంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు, అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి ప్రతీకలుగా కథలు నిలుస్తాయనేది నిరూపితమవుతాయి. రాయలసీను జిల్లాలో ఉండే ప్రాంతీయ వివక్షలు తొలగితే ఆర్థికంగా గానీ, సామాజికంగా గాని సమసమాజం బలపడుతుంది. ప్రాంతీయ అస్తిత్వవాదం అనుసరించి వివిధ అణగారిన,వెనుకబడి వర్గాల ప్రజలకు రాజకీయ ప్రస్థానం జరిగితే ప్రజాస్వామికంగా అభివృద్ధి కనబడుతుంది.ప్రాజెక్టు,వ్యవసాయం వంటి అభివృద్ధి పథంలో ప్రయాణిస్తే ఉపాధి మార్గాలకు అవకాశం లభిస్తుంది. ప్రభుత్వాలు,అధికారులు తాము నిర్వహించే విధులలో బాధ్యతాయుతంగా ఉంటే వెనుకబడిన,వివక్షతకు గురైన ప్రాంతాలలో ఆరోగ్యం,విద్య,ఉద్యోగ పరిస్థితులు మెరుగు పడటానికి నాందిగా నిలబడతాయి. దోచుకున్నవాడికే దోచుకున్నంత,లేనివాడికి శూన్యం అనే ధోరణి తొలగిపోతే రచయితల మనో ఆలోచనల రూపాలకు సత్ఫలితాలు అందుతాయి.

***పాదసూచికలు:-***

1. ఇన్ మోషన్ : పాణీ : పుట-85
2. కెంపు: జి.వెంకటకృష్ణా : పుట-25
3. పుండు : డా.వెల్దండి శ్రీధర్ : పుట -97
4. చదరంగం : నాగమ్మ పూలే : పుట-104
5. వరద: డా.ఎం.హరికిషన్ : పుట-31
6. పొలిముద్దు : గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి : పుట -74

***ఉపయుక్తగ్రంథ సూచిక:-***

1. రాజు.కె.ఎన్.ఎస్.(2002). ***కె.ఎన్.ఎస్. రాజు కథలు***. జి.ఎ.ఆర్.గ్రాఫిక్స్ & ప్రింటర్స్, హైదరాబాద్,.
2. విరసం వర్క్ షాప్ కథలు,(2008). ***కథలపంట***. విప్లవ రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్.
3. కె.ఎన్.ఎస్.రాజు, (2010). ***ఉగ్ర తుంగభద్ర***. కర్నూలు జిల్లా రచయితల సహాకార ప్రచురణ సంఘం, కర్నూలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(4), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

4. జి.ఉమామహేశ్వర్,(2011). ***పరాయోళ్ళు***. పాలపిట్ట బుక్స్, హైదరాబాద్.
5. చంద్రశేఖర్ రెడ్డి, రాచపాళెం .(2013) ***మన నవలలు మన కథానికలు***. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
6. డా.కె.శ్రీదేవి, (2016)***సీమకథ అస్తిత్వం***. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
7. వెంకటకృష్ణ, జి. (2017) ***దేవరగట్టు జి వెంకటకృష్ణ కథలు***. లిఖిత ప్రెస్, హైదరాబాద్.
8. డా.కె.శ్రీదేవి,(2017).***కథ- విమర్శ,విశ్లేషణ*** .ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ.
9. ఇనాయతుల్లా, ఎస్.యం.డి.& మోహన్, కెంగారు. (2019)***నీళ్ళింకని నేల కథలు***. రాయలసీమ ప్రచురణలు, కర్నూలు.
10. బండి నారాయణ స్వామి, (2019). ***రాయలసీమ సమాజం సాహిత్యం***. పర్ స్పెక్టివ్స్, హైదరాబాద్.
11.డా.ఎం.హరికిషన్, (2020). ***కర్నూలు కథ*** . దీప్తి ప్రచురణలు , విజయవాడ.
12.పాణి, (2020) ***నేరేడు రంగు పిల్లవాడు కథలు***. విప్లవ రచయితల సంఘం , ఆంధ్రప్రదేశ్.
13. డా.ఎం.హరికిషన్, (2021) ***హరికిషన్ కథలు***. దీప్తి ప్రచురణలు , విజయవాడ.